క్లుప్తంగా

బీఎల్ఓలకు ఈవీఎంలపై అవగాహన అవసరం



బీఎల్ఓలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న మద్దిపాడు ఎలక్షన్ డెస్క్ సిబ్బంది

మద్దిపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల బీఎల్ఓలకు ఈవీఎంలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్దిపాడు ఎలక్షన్ అధికారులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఈవీఎంలు పనిచేసే విధానం, ఓటింగ్ విధానం, ఓట్లు వేసిన గుర్తులు సక్రమంగా వస్తున్నాయా అనే విషయాలతో సహా చివర్లో వేసిన ఓట్లు సక్రమంగా పోలయ్యాయా..లేదా..? అనే అంశాలను ప్రదర్శించి వివరించారు. ఒకటికి రెండుసార్లు ఓటింగ్ చేయించి ఓట్లు పోలయ్యే విధానాన్ని వివరించారు. సీనియర్ అసిస్టెంట్ ఎంవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తేజశ్విని, ఎలక్షన్ ఆపరేటర్ దాసు, రెండు మండలాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లోకేశ్వరరావు

ఒంగోలు అర్బన్: ఈవీఎంలు (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు)పై అవగాహన కలిగి ఉండాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని బూత్‌లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లకు ఈవీఎంల పనితీరు ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల సంఘం నిబంధనలు తెలుసుకుని వాటి మేరకు విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ తహసీల్దారు సుజన్‌కుమార్, రూరల్ తహసీల్దారు డేనియల్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ

ఒంగోలు నగర కమిటీ నియామకం

- అనుబంధ విభాగాల నగర కమిటీలనూ నియమించిన కేంద్ర కార్యాలయం
- నగర అధ్యక్షునిగా కటారి శంకర్



నగర అధ్యక్షుడు కటారి శంకర్

ఒంగోలు: వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర కమిటీతో పాటు పలు అనుబంధ విభాగాల నగర కమిటీలను కూడా ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. పార్టీ నగర అధ్యక్షునిగా కటారి శంకర్‌ను నియమించారు. పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

నగర కమిటీ...

అధ్యక్షునిగా కటారి శంకరరావు, ఉపాధ్యక్షులుగా కారంశెట్టి కిరణ్‌కుమార్, ఉన్నం జనార్దన్, అబ్దుల్ ఖుద్దూస్, మిరియాల శ్రీను, దుడ్డు సతీష్‌బాబు, పల్లపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా ఆవుల సురేంద్ర, జూటూరి శ్రీనివాసులు, బెజవాడ సాయి పవన్‌కుమార్, బేతపూడి భాస్కరరావు, షేక్ సంధాని, వాకా వెంకటేశ్వరరెడ్డి, కె.కార్తీక్ సాహిత్య, కార్యదర్శులుగా నాటారు జనార్దన్‌రెడ్డి, కోడె రోహిత్ చక్రవర్తి, తోటపల్లి రవి, అట్లూరి రమేష్, జి.బాలకోటయ్య, గాలం సుబ్బారావు, గోథ వెంకటేశ్వరరెడ్డి, అలసందలపల్లి చెంచయ్య, కోల వెంకట ప్రసాద్, పి.రామగిరిరాజు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, తాటిపర్తి విజయానందబాబు, కోశాధికారిగా కుందురు పుల్లారెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా షేక్ కరీం, జి.వెంకటేశ్వర్లు, బండారు రత్తయ్య, చల్లా వెంకట సాయి, గజ్జ శ్రీనివాసులు, నాగిపోగు రాజశేఖర్, పాలెపు సుబ్బారావు, కావూరి భాస్కరరెడ్డి, పొగర్త వెంకటేశ్వర్లు, పూజారి దేవ, కంచర్ల నాగనరసింహాచారి, కొలకలూరి శ్రీను, మెట్టెల నాగరాజు, విప్పగుంట రామాంజనేయులు, కురుగంటి శ్రీకాంత్, ప్రతాప్‌రాజ్.

నగర బీసీ సెల్...

అధ్యక్షునిగా సుతారం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మువ్వా విశ్వనాథ రామకృష్ణ, బెల్లంకొండ అశోక్, ప్రధాన కార్యదర్శులుగా రావినూతల నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్, మద్దెల శివసాయి, స్వర్ణ నాగరాజు, దేవరంపాటి నాగరాజు, తమ్మిశెట్టి వెంకట కిషోర్, కార్యదర్శులుగా ఆత్మకూరి పృథ్వి, చేజర్ల సురేష్, ఇంకొల్లు శ్రీహరిబాబు, పెళ్లూరి వెంకయ్య, చల్లా వెంకటేశ్వర్లు, వీసం బుజ్జిబాబు, షేక్ మస్తాన్‌వలి, బొమ్మసాని అశోక్ వెంకట, ఆళ్ల అనీల్‌కుమార్, పెండ్యాల శ్రీనివాస్, పూసపాటి సుబ్బారావు, కుట్టిబోయిన అజయ్, సంయుక్త కార్యదర్శులుగా వేములపాటి అశోక్, జలశ్రీ మురళీకృష్ణ, సోమాసి సుభాష్‌బాబు, ఉదయగిరి కృష్ణ, కల్లూరి వెంకట నివాస్, ఆవులమంద వెంకట్రావు, బి.మణికంఠస్వామి, మాసనం జాలయ్య, గుమ్మడిదల వీరాంజనేయులు, కేతా పిచ్చిరాజు, కొక్కిలిగడ్డ కృష్ణ, పొగర్త సత్యన్నారాయణ.

నగర క్రిస్టియన్ మైనార్టీ సెల్...

అధ్యక్షునిగా పత్రా ఇసాక్, ఉపాధ్యక్షులుగా కావూరి కృపాకీర్తి, పంది డేవిడ్ కమలాకర్, కుంపటి క్రిస్టోఫర్, లేళ్ల ఇమ్మానుయేలు, జి.ఎనోష్‌పాలన్, తేళ్ల ఎలిశమ్మ, కె.అరుంధతి, మద్దెల రంజిత్‌సింగ్ రామాంజులు, కార్యదర్శులుగా రావూరి జోసెఫ్, టి.పవిత్రన్, టి.మిత్ర మనోహర్, జి.ప్రసాదరావు, టి.హిమకాంత్, తేళ్ల వెస్లీ జీవన్‌జ్యోతి, పి.జాన్ శామ్యూల్‌సన్, కొప్పలు ఉదయ్‌కుమార్, ఎస్.హృదయ్‌రాజ్, ఆర్.ఫిలిప్‌జాన్, ఎస్.అబ్రహం, టి.మేరీహెలెన్, సంయుక్త కార్యదర్శులుగా డి.అభిలాష్, ఎం.పత్రిక్ దయాన్, ఎ.సునీల్‌రాజ్, కె.విన్సెంట్, పి.శ్యామ్‌సుందర్, పి.అగస్టీన్ రాఫా, పి.అభిషేక్, కె.రూపాస్ డేవిడ్, కె.అభిలాష్, కె.ఆశిష్ మార్యన్, చిట్టి, టి.ఎలీషాబాబు.

నగర మహిళా విభాగం...

అధ్యక్షురాలిగా సీహెచ్ సువర్ణ, ఉపాధ్యక్షులుగా షేక్ ముంతాజ్, తాటిపర్తి అంజలి, బొప్పరాజు జ్యోతి, రావెళ్ల హైమావతి, ప్రధాన కార్యదర్శులుగా రావులపల్లి కృష్ణవేణి, పటాన్‌శెట్టి వెంకట రాణి, పాలేటి లక్ష్మి, బడుగు శోభాలత, తొగురు మాధవి, చిట్టిబోయిన రవణ, బి.ఆమని, బడుగు మాధవీలత, గరికపాటి వెంకట కనకపూజ, బత్తుల మరియమ్మ, బెల్లంకొండ రమణ, ఆసోది విజయలక్ష్మి, రావినూతల విశాలాక్షి, సుదర్శి కోటేశ్వరమ్మ, సుతారం సుధారాణి, దేవరంపాటి శ్రీదేవి, సంయుక్త కార్యదర్శులుగా కుమారి వెంకట శేషమ్మ, షేక్ మీరాబి, రావి రవణమ్మ, వడ్లమూడి వాణి, కొత్తకోట మల్లేశ్వరి, రాచకొండ రవణమ్మ, బెల్లంకొండ రవణమ్మ, షేక్ రుక్సానా, రావూరి తిరుపతమ్మ, సయ్యద్ ఆయేషా, బడికట్ల శారద, గోదాల అంజన, సంధ్యాల అంజమ్మ.

నగర మైనార్టీ సెల్...

అధ్యక్షునిగా షేక్ మున్వర్, ఉపాధ్యక్షులుగా షేక్ అమీర్, సయ్యద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ వజీద్, షేక్ మస్తాన్, షేక్ బాజీ, షేక్ అబ్దుల్ సలాం, షేక్ నాగూర్ మీరావలి, షేక్ జాని, కార్యదర్శులుగా షేక్ నజీర్‌బాషా, సయ్యద్ సాదిక్, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్‌బాషా, షేక్ అబ్దుల్ రహీం, షేక్ కరిముల్లా, షేక్ బాజీ, షేక్ ఖాదర్‌బాషా, షేక్ నాయబ్ రసూల్, షేక్ షకీల్, పటాన్ సలీం, షేక్ షబ్బీర్, సంయుక్త కార్యదర్శులుగా షేక్ మొహమ్మద్ ముస్తాఫా, షేక్ జిలానీబాషా, షేక్ సాహిల్, షేక్ ఫయ్యాజ్, షేక్ జిలానీబాషా, షేక్ రసూల్, షేక్ ఇమ్రాన్‌బాజి బాబా, షేక్ హుస్సేన్, షేక్ అబ్బుబకర్, సయ్యద్ జాఫర్, షేక్ సుభాని, షేక్ మస్తాన్‌వలి.

నగర ఎస్సీ సెల్...

అధ్యక్షునిగా పసుపర్తి గోపీచంద్, ఉపాధ్యక్షులుగా తాతపూడి కరుణాకర్, మద్దాల రవిచంద్ర దేవుడు, రెబ్బవరపు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా చావలి పీటర్‌పాల్, రెబ్బ రమేష్‌బాబు, కస్తం సాయికమల్, తేళ్ల విక్కీ చర్చల్, తాడిపర్తి వినయ్, పుసుమర్తి రాజ్‌కమల్, కార్యదర్శులుగా కొప్పలు పవన్ కుమార్, ముప్పవరపు వివేక్, పులకూరి వినోద్‌కుమార్, తలతోటి క్రాంతికుమార్, ఎతుమోతు ప్రవీణ్‌కుమార్, కనమాల సురేష్, యనమదల సన్నీ మహేష్, నామతోటి అనీల్‌కుమార్, కొపవతి ప్రవీణ్‌కుమార్, చవల పరంజ్యోతి, మద్దులూరి వెంకటేశ్వర్లు, వట్టిముక్కల అంజయ్య, సంయుక్త కార్యదర్శులుగా కొంటసింగు కేశవులు, దాసరి విజయ్‌కుమార్, బొనిగల వెంకటేష్, బుట్టి మనోహర్‌బాబు, జిలకర విజయ్, గున్నా మణికుమార్, కుడుముల సతీష్‌కుమార్, మద్దాల డేవిడ్, తంగవేలు సతీష్, ముత్యాల శ్రీను.

నగర ఎస్టీ సెల్...

అధ్యక్షునిగా గాలేటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పొన్నం బాలకృష్ణ, బండావత్ మంజుల, ప్రధాన కార్యదర్శులుగా పొట్లూరి కొండలరావు, పాలపర్తి పోతురాజు, పొట్లూరి గణపతి, శ్రీరామ భాస్కర్, మెట్టా రాయుడు, రమావత్ పరష్య, కార్యదర్శులుగా జగన్నాథం శ్రీనివాసరావు, ఏకుల ఆంజనేయులు, జగన్నాథం వెంకటేశ్వర్లు, పొట్లూరి జీవన్‌కుమార్, పాలకీర్తి అంకయ్య, చేవూరి అశోక్, కావాటి వెంకటేశ్వర్లు, ఇండ్ల దుర్గభవాని, లోకసాని శ్రీను, నల్లబోతుల శ్రీనివాసులు, రావూరి అక్కేశ్వరరావు, మేకం ప్రతాప్, సంయుక్త కార్యదర్శులుగా మెలిక వీరాంజనేయులు, లోకసాని వెంకటేశ్వర్లు, తుపాకుల శ్రీను, కట్టా శ్రీను, కట్టా వెంకట్రావు, దేవరకొండ ఏడుకొండలు, పూనూరి చిట్టెమ్మ, లకసాని వెంకటేష్‌బాబు, గరికపాటి త్యాగరాజు, కట్టా బాలదుర్గ, మోటా ఎస్సాక్, మోటా శ్రీలత.

నగర విద్యార్థి విభాగం...

అధ్యక్షునిగా దాట్ల యశ్వంత్‌వర్మ, ఉపాధ్యక్షులుగా రమణి లలిత్‌కుమార్, గడిరాజు యశ్వంత్‌వర్మ, ప్రధాన కార్యదర్శులుగా ఎం.మహీంద్రనాథ్‌రెడ్డి, ఎస్.గౌతమ్, ఎస్.హోసన్నకుమార్, ఎస్.హోసన్న నాయుడు, లక్కంరాజు ఆదిశంకర్, కందుల కిరణ్, కార్యదర్శులుగా విష్ణురెడ్డి, పి.నవీన్‌కుమార్, జి.నిఖిల్, కె.సుధీర్, షేక్ హిమామ్, ఎం.చరణ్ సాయి, టి.తరుణ్‌సాయి, కేవీ వెంకట నవీన్, వై.సతీష్‌నాయుడు, నూతలపాటి దీపక్, కె.వపన్‌కుమార్, కె.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శులుగా గడి విక్రంరెడ్డి, ఎ.భవాని శంకర్, కండే శివ, షేక్ అసద్‌బాషా, షేక్ బాషా, వెంటూరు సాయికృష్ణ, వల్లెపు రాజవర్దన్, బండారు రాఘవేంద్ర, ఎం.వెంకట తులసీరామ్, ఉడిగ గురు వంశీ, లక్కు కిషోర్, మంగళగిరి శ్రీనివాసులు.

నగర వాణిజ్య విభాగం...

అధ్యక్షునిగా కూరపాటి రమేష్, ఉపాధ్యక్షులుగా పబ్బిశెట్టి దీపక్, ఈర్ల గోపాలరావు, ప్రధాన కార్యదర్శులుగా తమ్మన ఆంజనేయులు, ఎ.శ్రావన్, పులి వెంకట్రావు, కేఎస్‌వీ ప్రసాదరావు, పేర్ల గణేష్, దుడ్డు నరేష్‌కుమార్, కార్యదర్శులుగా ఆర్.కోటయ్య, కూరపాటి అఖిల్, చేబ్రోలు శేషాచలం, ఎల్.నాగిరెడ్డి, ఎల్.ప్రభాకరరెడ్డి, అరవపల్లి సుమంత్, కొండపి శ్రావన్, షేక్ పెదమస్తాన్, షేక్ ఆరూఫా, కె.భరత్, పాలడుగు శ్రీనివాసరావు, చినిగేపల్లి మోహన్, ఎ.నాగేంద్ర, సంయుక్త కార్యదర్శులుగా జొన్నలగడ్డ వంశీ, రేవూరి బాలాజీ, కనమర్లపూడి సాంబశివరావు, పాతూరి సాయి కళ్యాణ్, చీదెళ్ల వెంకట సాయిరోహిత్, నంబూరి మనోజ్, బియ్యపు సంపత్, చుండూరి రంగనాథ్, చీదెళ్ల రోహిత్, శిఖాకొల్లి భరత్, వేమూరి సాయి, ఎస్.తిరుపతి.

నగర యువజన విభాగం...

అధ్యక్షునిగా కాకుమాను సునీల్‌రాజ్, ఉపాధ్యక్షులుగా ఇందుర్తి నరేష్, షేక్ నాగూర్‌వలి, ప్రధాన కార్యదర్శులుగా ఆలూరి స్టీఫెన్‌రాజ్, స్వర్ణ రాబిన్, ఎ.వినయ్, కనమల్ల నరేష్, తేళ్ల గిఫ్ట్ చర్చిల్, కావూరి కృపాకీర్తి, చింతగుంట్ల అభిషేక్, కార్యదర్శులుగా పమ్మి అంజిరెడ్డి, రావులపల్లి ప్రేమ్, వలేటి వెంకటేష్, వాడల శివశంకర్, వేముల శ్రీకాంత్, కాకి మాధవరావు, దేశెట్టి కోటేశ్వరరావు, సీహెచ్ సుమంత్ చౌదరి, తేళ్ల నవీన్, గుమ్మడి వెంకటేష్, నాలి నగేంద్ర, ఆవుల వరుణ్, దాసరి ఉదయ్‌కుమార్, మిరియం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులుగా ఇంగలూరి శ్రీకాంత్‌రెడ్డి, కల్లగుంట పవన్ కళ్యాణ్, బిరుదురాజు చౌడరాజు, నిడదల జనార్దన్, కాలే అనీల్, కల్లగుంట రవిచంద్ర, కందగొళ్ల శివ సాత్విక్, మూరబోయిన వసంత్, షేక్ జబ్బార్, గద్దల రాజేంద్ర, గోసు పవన్.

నగర వైఎస్సార్ సేవాదళ్...

అధ్యక్షునిగా వల్లెపు మురళి, ఉపాధ్యక్షులుగా కోడూరి శేషసాయి, వేముల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా మక్కని జయప్రకాష్, గుడి వేముల అంకయ్య, కరణం దాలినాయుడు, తుమ్మల సుధారాణి, తిరుమలశెట్టి శిరీష, గుంజి నాగార్జున, కార్యదర్శులుగా సీహెచ్ రేఖ, వి.మురళి, వాడల శివరామ్‌కుమార్, పొట్లూరి శ్రీనివాసులు, షేక్ హైదరాలి, పొగర్త గంగయ్య, సముద్రాల సుబ్బయ్య, సోమిశెట్టి బుచ్చిబాబు, పెంకల రోశయ్య, గల్ల శ్రీరాములు, తిరుమలశెట్టి నరేష్‌కుమార్, ఆవుల శేఖర్, సంయుక్త కార్యదర్శులుగా తాడిపర్తి రమేష్‌రెడ్డి, దాసరి సుగుణ, వేముల రాధిక, టి.విజయ్, దేవరకొండ వెంకట్రావు, నామాల ఇస్సాకు, గాదె కోటిరెడ్డి, వీ.ప్రవీన్‌కుమార్, ఐ.అభిషేక్, తన్నీరు సాయికుమార్, నాగూరు మహేష్, కరేటి శ్రీనివాసరావు.

నగర వైఎస్సార్ ట్రేడ్ యూనియన్...

అధ్యక్షునిగా పుచ్చకాయల గోవర్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా షేక్ కరీం, పాటిబండ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులుగా మిరియం రాంబాబు, పంది కృష్ణ, మాచవరపు వీరేంద్ర, మోట రవి, బండారు దుర్గ, కొప్పోలు మారుతి, కార్యదర్శులుగా షేక్ సుల్తాన్, షేక్ మీరావలి, మద్దా భాస్కర్, మద్దసాని సాయి, కాంచన వీరారెడ్డి, కనపర్తి కిషోర్, బొమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలాజీ సింగ్, సామి సుబ్బారావు, గుమ్మ బాలయ్య, పైడి సురేష్‌బాబు, డి.హుస్సేన్ సాహెబ్, సంయుక్త కార్యదర్శులుగా గుర్రం శ్రీనివాసులు, మురగదాస్ యానాదిరావు, కూచిపూడి అన్వేష్, చాపల నాగరాజు, షేక్ షాహిద్, షేక్ సుభాని, సూరం ప్రభాకరరెడ్డి, తవరగిరి సుబ్బారాయుడు, పాముల చెంగయ్య, కోడిరెక్కల శ్రీహర్ష, దేవరపల్లి సురేష్, గోవాడ వెంకటేశ్వర్లు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి

- సంతనూతలపాడు మండల పరిషత్ సమావేశంలో అధికారులతో మంత్రి మేరుగు నాగార్జున



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: సంతనూతలపాడు మండలాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా తమ వంతు కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున తెలిపారు. శుక్రవారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మంత్రి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ శాఖల వారీగా మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రానున్న వేసవిలో ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ఇబ్బందులు లేకుండా తాగునీటి సదుపాయాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పలు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎంపీపీ బీ విజయ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, వైస్ ఎంపీపీలు టీ రాగమ్మ, సులోచన, ఎంపీడీఓ శ్రీహరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండ...

నాగులుప్పలపాడు: వైఎస్సార్ సీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. ఉప్పుగుండూరులో పార్టీ నాయకుడు పక్కెల విజయ్‌కుమార్ భార్య సతీష్‌కుమారి అనారోగ్యంతో శుక్రవారం మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సతీష్‌కుమారి మృతదేహానికి పూలమాలతో మంత్రి నివాళులర్పించారు. ముందుగా నాగులుప్పలపాడులో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు నివాసంలో బంగారుబాబును కలుసుకుని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.



సతీష్‌కుమారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

ఎమ్మెల్యే బాలినేనికి ఘన సత్కారం



బాలినేనిని సత్కరిస్తున్న బొజ్జా సురేంద్ర చక్రవర్తి

ఒంగోలు: ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బొజ్జా సురేంద్ర చక్రవర్తి శుక్రవారం ఘనంగా సత్కరించారు. బాలినేని నివాసంలో కలుసుకుని తనకు పదవి ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్టీ సెల్ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా పేరం



పేరం శ్రీనివాసరావు

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షునిగా చీమకుర్తికి చెందిన పేరం శ్రీనివాసరావును నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. తనకు పదవి రావడానికి కృషి చేసిన నాయకులందరికీ పేరం శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

బాలినేని శచీదేవి ప్రచారానికి విశేష ఆదరణ

ఒంగోలు: ప్రచారానికి వస్తే మొహమాటం కొద్దీ మాట్లాడేవారిని చూస్తుంటాం.. కానీ ఆడపడుచులా ఆహ్వానించి పుట్టింటి కానుకలా చీర, పండ్లు, పసుపు, కుంకుమ అందించి ఆహ్వానించేవారిని చూసి ఉండము. అయితే, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి మహిళలతో మేమకం.. స్త్రీశక్తితో శచీదేవి అనే పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి అలాంటి విశేష ఆదరణ లభిస్తోంది. స్థానిక 28వ డివిజన్ రాజాపానగల్ రోడ్డులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పలు అపార్టుమెంట్లకు వెళ్లిన శచీదేవి.. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు గురించి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బందులున్నాయా అని అడిగారు. ఊహించని విధంగా ఒక అపార్టుమెంట్‌లోని మహిళ.. శచీదేవిని ఆహ్వానించి చీర, పండ్లు, పసుపు, కుంకుమ అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. దీంతో శచీదేవి పులకించిపోయారు. వృద్ధులతో సైతం మాట్లాడి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎంత సంపాదించినా ఆరోగ్యంపై పెట్టే ఖర్చు అధికంగా ఉంటుందని, ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారికి సైతం అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. అంతేగాకుండా రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం, ఆరోగ్యశ్రీలో అన్ని జబ్బులను చేర్చడం జరిగిందన్నారు. నేడు ప్రభుత్వ వైద్యశాలలు సైతం కార్పొరేట్‌కు దీటుగా పనిచేస్తున్నాయని, ఇందుకు ప్రభుత్వం అత్యధిక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను కాదని వాస్తవాలను బేరీజు వేసుకోవాలన్నారు. మంచిని మంచిగా చూడటం అవసరమని, ప్రతిఒక్కరూ రాబోయే ఎన్నికల్లో మన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే, ఎంపీ రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి మరో మారు వాసన్నను, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నీలం రాజు సరోజ, నాయకులు పాతాలపు కోటేశ్వరరావు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగరాజు మీనాకుమారి, కార్పొరేటర్లు తాడి కృష్ణలత, పెద్దిరెడ్డి నియంతకుమారి, వేమూరి భవాని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరెడ్డి అరుణ, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి

నూరు శాతం ఉత్తీర్ణులు కావాలి

- విద్యార్థులకు జీసీడీవో ప్రమోద పిలుపు
- కేజీబీవీ తనిఖీ



మోటుమాల కేజీబీవీలో విద్యార్థినులకు సూచనలిస్తున్న ప్రమోద

కొత్తపట్నం: మార్చిలో నిర్వహించే 10వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని గరల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జీసీడీవో) ప్రమోద విద్యార్థులకు పిలుపునిచ్చారు. మోటుమాలలోని కేజీబీవీని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల, హాస్టల్ వంట గది, మరుగుదొడ్లు, మెనూను పరిశీలించారు. కేజీబీవీ పంచితంత్ర ప్రోగ్రాం పనితీరును పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థినులను కొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నారు. అన్నీ సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. 100కు 100 మార్కులు రావాలని ప్రతి ఒక్క విద్యార్థి టార్గెట్ పెట్టుకుంటే తప్పనిసరిగా ర్యాంకులు సాధించవచ్చన్నారు. కేజీబీవీలో చదివే విద్యార్థినులు నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని సూచించారు. దీనిని ఉద్దేశించి ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం కొత్తపట్నంలోని ఉర్దూ పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌వో అరుణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య నమస్కారాల సాధనతో ఆరోగ్యం



సూర్య నమస్కారాలు సాధన చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు మెట్రో: ప్రతిరోజూ 15 నిముషాలు కేటాయించుకుని సూర్య నమస్కారాలు సాధన చేస్తే ఆసన, ప్రాణాయామ, ధ్యాన సాధనతో వచ్చే అన్ని ఫలితాలు పొంది సంపూర్ణ ఆరోగ్యం చేకూరే అవకాశం ఉంటుందని బాలుజి యోగాచార్య విద్యార్థులకు వివరించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా ఒంగోలులో శ్రీ సరస్వతీ కాలేజీ సౌజన్యంతో పతంజలి యోగాపీఠ్ ఆధ్వర్యంలో చెరువుకొమ్ముపాలెం వద్ద గల కళాశాల ప్రాంగణంలో 800 మంది బాలికలతో శుక్రవారం సూర్యారాధన కార్యక్రమం నిర్వహించారు. పతంజలి యోగాపీఠ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ బాలుజి యోగాచార్య విద్యార్థినులచే సూర్యనమస్కార సాధన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దినం సూర్యారాధన చేయడంతో శరీరం అంతర్గతంగా ఎన్నో విధాలుగా ఉత్తేజం చెందుతుందని వివరించారు. కార్యక్రమంలో పతంజలి యోగాసమితి అధ్యక్ష కార్యదర్శులు బోయపాటి రవి, వలివేటి సుధీర్, యోగా శిక్షకుడు దేసు వెంకయ్య, ఎం.రామారావు, కిలారి రవి, జి.ఇంద్రజ్యోతి, టి.శ్రీనివాస్, పూర్ణ, హరికృష్ణ, సరస్వతీ కాలేజీ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైజ్ కాలేజీలో...

ఒంగోలు: స్థానిక వల్లూరులోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఇంజినీరింగ్ కాలేజీలలో రథసప్తమి సందర్భంగా శుక్రవారం పతంజలి యోగాపీఠ్ రాష్ట్ర అధ్యక్షుడు బాలూజీ యోగాచార్య ఆధ్వర్యంలో 400 మందికిపైగా విద్యార్థులతో సూర్యనమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



చీమకుర్తిలో రథోత్సవంలో పాల్గొన్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: చీమకుర్తిలోని హరిహరక్షేత్రం వద్ద శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో గోవింద స్వాముల ఆధ్వర్యంలో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డితో పాటు స్థానిక భక్తులు, పలువురు నాయకులు పాల్గొని స్వామివారి ఆశీసులు స్వీకరించారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: రథసప్తమి సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. చదలవాడ రఘునాయకస్వామి, అమ్మనబ్రోలు శివాలయం, ఉప్పుగుండూరు వేణుగోపాలస్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పుగుండూరు ఆలయంలో ఆలయ పూజారి దివి శ్రీధర్ ప్రత్యేక పూజలు చేయగా, సర్పంచ్ దంపతులు దేవరకొండ జయమ్మ, వెంకటేశ్వర్లు ఉభయదాతలుగా వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ పెంట్యాల శ్రీను, నాయకుడు మాదాసు రాంబాబు తదితరులు ఉన్నారు.



ఒంగోలులో సప్తవాహన సేవ పూజలో పాల్గొన్న బాలినేని శచీదేవి

ఒంగోలులో సప్తవాహన సేవలో పాల్గొన్న బాలినేని శచీదేవి...

ఒంగోలు మెట్రో: రథసప్తమి వేడుకలను ఒంగోలు నగరంలోని ఆలయాల్లో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కొండమీద శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారికి సూర్యప్రభ వాహనసేవ, ఆదిత్య హోమం నిర్వహించారు. స్థానిక కేశవస్వామిపేటలోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి రథోత్సవం నిర్వహించగా, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి, ఎంపీ తనయుడు మాగుంట రాఘవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక గాంధీ రోడ్డు దక్షిణం బజారులో వెంకటేశ్వరస్వామి మందిరం నుంచి వెంకటేశ్వర బాల భక్త సమాజం ఆధ్వర్యంలో రథసప్తమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



సూర్యప్రభ వాహనంపై దర్శనమిస్తున్న స్వామివారు

19న జిల్లా స్థాయి సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక

ఒంగోలు: సెపక్ తక్రా సబ్ జూనియర్స్, జూనియర్స్ జిల్లా జట్ల ఎంపిక ఈనెల 19న స్థానిక పర్వతరెడ్డి ఆనంద్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు సెపక్ తక్రా సంఘం జిల్లా కార్యదర్శి డి.రవిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఎంపిక ఉంటుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు వయో పరిమితి సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోలతో హాజరుకావాలన్నారు. సబ్ జూనియర్ విభాగంలో పాల్గొనేవారు 2009 జనవరి 1వ తేదీ తరువాత, జూనియర్స్ విభాగంలో పాల్గొనదలచినవారు 2004 జనవరి 1వ తేదీ తరువాత జన్మించి ఉండాలన్నారు. జిల్లా జట్టుకు ప్రతినిధ్యం వహించే క్రీడాకారులు ఈనెల 24 నుంచి 25వ తేదీ వరకు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 6302262243ని సంప్రదించాలన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

ఒంగోలు టౌన్: రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేంత వరకు పోరాటం కొనసాగుతుందని రైతు సంఘాల నాయకులు ప్రతిన బూనారు. దేశ వ్యాప్త గ్రామీణ బంద్ సందర్భంగా ఒంగోలులోని కర్నూలు రోడ్డు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.

కొత్తపట్నం: వామపక్ష కార్మిక రైతు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తపట్నంలో భారత్ బంద్ పాటించారు. సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్.స్వామిరెడ్డి నేతృత్వంలో ఆఫీసులు, షాపులు మూసివేయించారు. జిల్లా మహిళా సంఘ కార్యదర్శి కె.రమాదేవి, రైతు కూలీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: సీఐటీయూ, సీపీఐ, సీపీఎం రైతు సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు మండలంలోని గ్రామాల్లో బంద్ పాటించారు. ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకుడు పోలవరపు సీతారామయ్య, ఆచార్య ఎన్‌జీ రంగా, కిసాన్‌సెల్ అధ్యక్షుడు చుంచు శేషయ్య పాల్గొన్నారు.